ఆంధ్రపత్రిక.

The Andhra Patrika, Madras. Regd. No: 1118. Vol 32. MONDAY. 13th August, 1945. No. 113. వెల ఒకఅణా. Founder : K. Nageswara Rao.

జపాన్‌కు మిత్రరాజ్యాల అంత్యసందేశము

విదేశాంగమంత్రితో హిరోహిటో సమాలోచన

సైనికచర్యలు ముగిసినట్లు టోకియో రేడియో వార్త

లొంగుబాటువార్త ఏక్షణంలోనైనా వెలువడవచ్చు

లండన్, ఆగస్టు 12: యావత్తు సైనికచర్యలు ఆపుచేయబడినవని టోకియో రేడియో ప్రకటించినది. ఈవార్తను చుంగ్‌కింగ్ రేడియో తిరిగి ప్రసారం చేసినది.

అత్యవసరమైన అత్యంత ప్రధానమైన వార్తలు ఏమైనా ఉంటే అదనపు ప్రసారములు ఉండవచ్చునని నిన్న టోకియో రేడియో హెచ్చరించింది.

జపాన్ మున్న ప్రతిపాదించిన సంధిసూచనలకు అగ్రరాజ్య చతుష్టయం తరఫున అమెరికా జవాబు పంపించింది. బ్రిటన్, రష్యా, చైనాలు అమెరికా జవాబును ఆమోదించినట్లున్నూ తెలియవచ్చింది.

11 వ తేదీ రాత్రి చాలా పొద్దుపోయిన తరువాత స్విట్జర్లాండ్ రాజకీయశాఖకు వాషింగ్టన్‌నుంచి ఏదో అత్యవసరసందేశం ఒకటి వచ్చింది.

స్విస్ విదేశాంగశాఖ సహాయకార్యదర్శి వెంటనే జపాన్ రాయబారిని రావించినారు.

జపాన్ ప్రతిపాదనలపై మిత్రరాజ్యాల సమాధానమును జపాన్ రాయబారికి అందచేసి ఉండవచ్చునని విషయజ్ఞులు భావిస్తున్నారు.

జపాన్ లొంగుబాటుకు సంబంధించి ఈ రాత్రి ఏమీ ప్రకటన ఉండదని అమెరికన్ అధికారులు తెలిపినారు.

మిత్రరాజ్యాల జవాబు టోకియోకు అందిఉంటుందనీ మరో ఇరవైనాలుగుగంటల్లో జపాన్ అంత్యనిర్ణయం ప్రకటితం కావచ్చుననీ విషయజ్ఞులు భావిస్తున్నారు.

ఆదివారం ఉదయం జపాన్ చక్రవర్తి తన విదేశాంగమంత్రి టోగోను పిలిపించి ఆయన శాఖకు సంబంధించిన విషయములు తెలుసుకొనినాడని రేడియో ప్రకటించింది.

జపాన్ చక్రవర్తి అభీష్టము ననుసరించి ఎవరి విధిని వారు నిర్వర్తించవలసిందని "అసాహి" పత్రిక ప్రజలను హెచ్చరిస్తూ ఒకప్రధాన వ్యాసం వ్రాసింది.

మిత్రరాజ్యాలన్నింటిలోను అప్పుడే విజయోత్సవ సన్నాహాలు విపులంగా జరుగుతూ ఉన్నవి.

వివిధ రణరంగములలో మాత్రము విరామం లేకుండా సమరం సాగుతూనే ఉన్నది. టోకియో మీదగానీ, జపాను భూభాగంలోని ఇతర నగరాలమీదగానీ మిత్రవిమానాలు నిన్న దాడి జరుపలేదు.

యుద్ధవిరమణమునకు ఉన్న ఒక్క అంతరాయమూ జపానుచక్రవర్తి. ఇప్పుడు కథ యావత్తూ ఈయనమీదనే ఆధారపడి ఉన్నది.

జపాను లొంగిపోయినప్పటికిన్ని ఈయన ప్రత్యేక రాజరిక అధికారములకు భంగం కలుగరాదని జపాను ప్రతిపాదనలలో ఒకషరతు.

చక్రవర్తి తొలగింపబడడని అమెరికా జవాబువల్ల తెలుస్తున్నది. కాని జపానును పాలించే విషయములో ఈయన అధికారము మిత్రసేనానికి లోబడి ఉంటుంది. అని అమెరికా జవాబు స్పష్టం చేసినది.

జవాబు వివరాలు ఇలా ఉన్నవి. "లొంగుబాటు సమయములో జపానును పాలించే చక్రవర్తి, ఆయన ప్రభుత్వం అధికారము మిత్రరాజ్యాలు నియమించే సర్వసేనానికి లోబడి ఉంటుంది. లొంగుబాటు షరతులను అమలుజరుపుటకు అవసరమని తలంచిన చర్యలన్నింటినీ ఈ సర్వసేనాని తీసుకుంటాడు.

"జపాను ప్రభుత్వంచేత లొంగుబాటు పత్రముమీద సంతకంచేయించి, [illegible] వివిధ ప్రాంతాలలోని జపాను సైనికులందరు వెంటనే మిత్రసేనానులకు లొంగిపోయి ఆయుధములన్నింటినీ వారికి వప్పగింత పెట్టవలసిందని హెచ్చరికచేస్తూ జపాన్ చక్రవర్తి ఉత్తరువులు చేయాలి. అంతే [illegible]

(2 వ పేజీ చూడుడు)

పాట్స్‌డామ్‌లో జపాన్ యుద్ధం గురించి మిత్రసేనానులతో రష్యన్ సేనానుల సమాలోచన: రష్యన్ జనరల్ ఆంటినాఫ్, అమెరికా సర్వసేనాధిపతి జార్జి మార్షల్ ప్రభృతులు ఇందుగలరు.

మంచూరియాలో రష్యన్ విజృంభణ

జపాన్ రక్షణశ్రేణి ఛేదన: అమూర్ నది అధిగమనం

జర్మనీయుద్ధంలో ఆరితేరిన రష్యన్‌సేనానుల అధ్వర్యం

మాస్కో, ఆగస్టు 11: ఉత్తర మంచూరియాలో సోవియెట్ సేనలు విజృంభించి వీరవిహారం చేస్తున్నవి. అమూర్‌నదీ తీరంనుంచి రష్యన్‌దళాలు దక్షిణదిశగా అప్రతిహత పురోగమనం సాగిస్తున్నవి. ఈ ప్రాంత నైసర్గిక పరిస్థితిగాని, అక్కడక్కడ చెదురుగా మిగిలిపోయిన జపాన్ సేనల తీవ్ర ప్రతిఘటనగాని, దూరప్రాచ్య యుద్ధం త్వరలో ముగిసిపోబోతున్నదనే వార్తలుగాని రష్యను జైత్రయాత్రకు ఏవిధమైన ఆటంకాన్ని కలిగించడంలేదని రాయిటర్ ప్రత్యేక విలేఖరి ఎరిక్ డౌంటన్ తెలియజేస్తున్నాడు.

ఉత్తర మంచూరియా అంతటికీ ప్రధాన పట్టణమైన టిట్సిహార్ యొక్క కొన్ని గంటలలోనే రష్యనుల వశం కావచ్చు. హార్బిన్ నగరానికి, ఈపట్టణానికి మధ్య దూరం 170 మైళ్లు. టిట్సిహార్ పట్టణంపై ప్రస్తుతం ద్విముఖ ముట్టడి సాగుతున్నది. ఒకటి [illegible] పట్టణంనుంచి ఉత్తర దిశగానూ, ముగోకటి [illegible] పట్టణంనుంచి ఉత్తరదిశగానూ సాగుతున్నది. మంచూరియాలోనే కొత్త విజృంభణలు, కొరియాలో కొత్తాలో రష్యన్ [illegible] కొత్త [illegible] ప్రారంభం కావచ్చు.

సాఖలిన్ దీవి దక్షిణాన్ని రష్యనులు చేరుతున్నారనే వార్తలు [illegible] లేదు.

[illegible] విమానాలు [illegible] దూరప్రాచ్య ఆక్రమణలమీద విజృంభిస్తున్నవి.

[illegible] రష్యన్ [illegible] జపాన్ సముద్ర జలాలలోకి [illegible] నున్నవి.

రష్యన్ [illegible] ఫలితంగా అమూరునదీతీరంలోవున్న జపాన్ [illegible]

యింది. సోవియెట్ విజృంభణలో తొలిదశ సమాప్తమైంది. ట్రాన్స్ సైబీరియన్ రైలుమార్గానికి శత్రువుల ప్రమాదం పూర్తిగా తొలగిపోయింది. జర్మనీపై యుద్ధంలో పాల్గొన్న రష్యన్ అనుభవజ్ఞులు ఏసుకుని దిగుడు మంచూరియా భూభాగంలో తమ టాంకులను నడుపుతున్నారు. రెండే రెండురోజుల సంఘటనలద్వారా మెరపు యుద్ధం అంటే ఏలాంటిదో జపానువారి క్వాంటంగ్ సైన్యానికి రష్యనులు బోధ పడేటట్లు చేశారు.

జపానువారు దాదాపు 10 సంవత్సరాలపాటు శ్రమపడి నిర్మించిన పాత రక్షణశ్రేణిని రష్యనులు పూర్తిగా ఛేదించారు. ట్రాన్స్‌బైకాల్ పట్టణంనుంచి అమూర్‌నదిపైగా పురోగమిస్తున్నారు. మంచూరియా సముద్రతీర ప్రాంతంలో రష్యనులు 10 మొదలు 15 మైళ్ల వరకూ కొత్తగా పురోగమించి, చాలా పట్టణాలను పట్టుకొన్నారు.

మార్షల్ వాసిలెవిస్కీ

సోవియెట్ సేనానులకు పితృసమానుడైన మార్షల్ అలెగ్జాండర్ వాసిలెవిస్కీ దూరప్రాచ్య రష్యన్ సేనలపై అధ్వర్యం వహించి జపానుతో యుద్ధాన్ని నడుపుతున్నట్లు మొదటిసారిగా ప్రకటితమైంది.

గత మార్చిమాసంలో తృతీయ బైలో రష్యను సేనలపై నాయకత్వం వహించి కొనిస్బర్గును పట్టుకున్నది ఇతడే.

ఇదివరలో ఫిన్నిష్ రంగంలో అధ్వర్యం వహించిన మార్షల్ కిరిల్ మెరెట్స్కోవ్ కూడా దూరప్రాచ్య యుద్ధంలో ఒకసేనానిగా పనిచేస్తున్నాడు.

జనరల్ మాగ్జిమ్ యుర్కాయేవ్ మరొకసేనాని. ట్రాన్స్‌బైకాల్ రంగంలో మార్షల్ మాలినోవిస్కీ అధ్వర్యం వహిస్తున్నాడు. ఇతడు ఉక్రేనియన్ రంగంలో పనిచేశాడు.

గత [illegible] ప్రాంగాలలో రష్యను నౌకలు 11 జపాను నౌకలను ధ్వంసంచేసి ముంచివేసినవి. అడ్మిరల్ యుమాషేవ్ రష్యన్ నౌకాదళ అధిపతి.

[illegible] రష్యనుల వశమైంది. [illegible] అధిగమించి సోవియెటు సేనలు [illegible] పట్టుకున్నవి. ట్రాన్స్‌బైకాల్ రంగంలో రష్యనులు 50 మైళ్ల వరకు పురోగమించారు.

హేమచంద్ర బారువాగారు

గౌహతీ, ఆగస్టు 12: అస్సాములోని [illegible]

ఆటం రహస్యాలను తెలుసుకొన యత్నం

కాలిఫోర్నియాలో జపాన్ శాస్త్రజ్ఞులు

బెర్కిలే, కాలిఫోర్నియా, ఆగస్టు 9: జపాను, అమెరికాల యుద్ధ ప్రారంభానికి ఒక ఏడాది వెనుక జపాను వైజ్ఞానికులు కొన్ని పరమాణు పరిశోధన రహస్యాలు [illegible] సంపాదించడానికి ప్రయత్నించారు కాని విఫలులైనారు. 1938-39 సం॥ లలో జపానీస్ వైజ్ఞానికులు కొంతమంది కాలిఫోర్నియా విశ్వవిద్యాలయానికి వచ్చి అక్కడ కొంతకాలమున్నారు. అప్పుడు టోకియో ఇంపీరియల్ యూనివర్సిటీలో ఒక సైక్లోట్రాన్‌ను నిర్మించడానికై అమెరికన్ వైజ్ఞానికులు వీరికి ప్లాను గీసిచ్చి ఇంకా కావలసిన ఇతర సాయం కూడా చేశారు. కాని లేబరేటరీలో ఒక జపానీస్ వైజ్ఞానికుడు దొంగతనంగా [illegible] పరిశీలించడంవల్ల నియమాలు కట్టుదిట్టం చేశారు. [illegible] ముగ్గురు ప్రముఖ వైజ్ఞానికులు 1940 లో అమెరికా వెళ్లినప్పుడు లాబొరేటరీలో వీరిని ప్రవేశించ నివ్వలేదు. అమెరికన్ వైజ్ఞానికులు అతి మర్యాదతో ప్రవర్తించి వారికి నిరుపయోగమైన విజ్ఞాన విశేషాలన్నీ తెలిపారు.

లండన్ యూనివర్సిటీ ప్రొఫెసరైన [illegible] క్రింద 20 బ్రిటిష్ వైజ్ఞానికులు 1943 డిసెంబరునుంచి ఆటంబాంబును గురించిన పరిశోధనలు చేస్తూవున్నారని డాక్టర్ లారెన్సు బైటపెట్టాడు. యుద్ధప్రారంభం నుంచి అమెరికా అతిజాగ్రత్తతో కాపాడిన రహస్యాలలో వారి 4900 టన్నుల సైక్లోట్రాన్ ఒకటి. బెర్కిలే దగ్గర ఉన్న రేడియేషన్ లాబొరేటరీ పరిశోధనాలయంగా వాడుతూవచ్చారు; ఆటంబాంబు వుత్పత్తి కిది మర్మస్థానమైనది.

ధనస్వామ్యం సర్వనాశనం

దూరప్రాచ్య యుద్ధఫలితం గురించి సోవియట్ సేనాని అభిప్రాయం

లండన్, ఆగస్టు 10: "దూరప్రాచ్యంలో [illegible] యుద్ధం ప్రారంభమైతే దానికి జవాబుగా [illegible] ఎదురుదెబ్బట ధనస్వామ్యవాదుల దగ్గన్నుంచి [illegible] కూలిపోతుంది. అని దూరప్రాచ్యం సైన్యం తరఫున ఇదే నాలభయం" అని జనరల్ బ్లూషర్ 1937 లో ప్రకటించినాడు.

ఎవరు బ్లూషర్? అసలు ఇతని పేరు ఏమిటి? ఈ ప్రశ్నలకు సరియైన సమాధానం దొరకటం చాలా కష్టం.

రష్యన్ జనరల్స్ అందర్లోకి ఇతడు చాలా వింతమనిషి. రష్యన్ దూరప్రాచ్య సైన్యం తయారు, పరిపాలన, ఇత్యాది [illegible]

[illegible] మంది సందేహం. అసలు పేరును గురించి అనేకమంది అనేకరకాలుగా చెప్పుతూ ఉంటారు. [illegible] అని [illegible] "ముసలిపేరు" [illegible] యుద్ధంలో [illegible] వెంటఉండి అన్నుతంగా పోరాడిన సేనానిపేరు ఇది.

రష్యా అంతర్యుద్ధ సమయంలో వైట్ రష్యాసేనల హృత [illegible] ఆకీయుడని పేరును పొందినాడు. 1924 లో చాంగ్‌ కై షేక్‌కు సైనిక సలహాదారుగా [illegible]

లారెన్స్‌తో గాంధిజీ పరిచయం

బ్రిటిష్‌మహిళల వోటింగుహక్కు ఉద్యమం జరిగిన రోజులలోనే ఏర్పడింది

మహేంద్రచౌదరిని ఉరితీసినందుకు మహాత్ముని మనోవ్యాకులత

('ఆంధ్రపత్రిక' విలేఖరి)

వర్ధా, ఆగస్టు 10: ప్రస్తుతం ఇండియా మంత్రిగా నియమితుడైన పెథిక్ లారెన్స్ మహాత్మాగాంధిలపరిచయానికి సంబంధించిన పాతవిషయాలను కొన్నిటిని మా ప్రత్యేక ప్రతినిధి సేకరించగలిగాడు. బ్రిటన్‌లో స్త్రీల వోటింగుహక్కుకై విజృంభించి ఉద్యమం జరుగుతున్న రోజులలో—1906-7 సంవత్సరంలో వీరు ఉభయులు తొలిసారి [illegible] కున్నట్లు తెలుస్తున్నది. ఆనాడు జరిగిన ఆ ఉద్యమంలో పెథిక్‌లారెన్సు దంపతులు ప్రముఖపాత్రను నిర్వహించాడు. ఆ ఉద్యమ సందర్భంలో జరిగిన ఒక సమావేశంలో ఉపన్యసించవలసిందని గాంధిజీని ఆహ్వానించారు. అప్పటినుంచీ పెథిక్‌లారెన్సు గాంధిజీకి తెలుసు. ఉత్తరోత్తరా ఉభయులూ ఒకరితో ఒకరు అప్పుడప్పుడు ఉత్తరప్రత్యుత్తరాలు సైతం జరుపుతున్నారు. రౌండ్‌టేబుల్ సమావేశ సమయంలో కూడా ఇద్దరూ కలుసుకొని వుండవచ్చు.

బ్రిటిషు మహిళల వోటింగు హక్కు సాధనకై ఉద్యమాన్ని ఏపద్ధతిలో జరపాలనే మీమాంస వచ్చినప్పుడు, కొంతమంది అహింసాత్మక విధానాన్ని అవలంబించాలనీ, మరికొందరు దౌర్జన్యపద్ధతులను అనుసరించాలనీ వాదించారు. అహింసాత్మక విధానాన్నే అవలంబించడం అవసరమని వాదించినవారు దక్షిణాఫ్రికాలో మహాత్ముని సత్యాగ్రహోద్యమాన్ని, దాని ఫలితాన్ని ఉదాహరణగా పేర్కొన్నారు. ఈనాటి ఇండియా కార్యదర్శి పెథిక్ లారెన్స్ ఆనాడు అహింసావాదాన్నే బలపరిచాడు. దౌర్జన్యవాదులు పోస్టాఫీసులు తగలబెట్టాలనీ, తత్సంబంధమైన ఇతర కార్యకలాపాన్ని సాగించాలనీ సూచించారు.

"ఎవరూ హర్షించలేదు"

ఇండియా కార్యదర్శిగా ఇక పెథిక్ లారెన్స్ ఏమి చేయబోతాడో ఎవరూ చెప్పలేరు. ఇతడు అధికార స్వీకారానంతరం ఇటీవలచేసిన తొలి ప్రకటనను ఇక్కడ ఎవరూ హర్షించలేదు.

ఆగస్టు 15 వ తేదీన బ్రిటిషు రాజ్యాంగ పార్లమెంటుకు ప్రారంభోత్సవం జరపుతూ ప్రసంగిస్తాడు. ఆ ప్రసంగంలో కూడా ఏవో [illegible] శ్రీరంగనీతులు [illegible] ప్రియాలు తప్ప ఏమివుండబోతవని ఇక్కడ కొందరంటున్నారు.

పెథిక్‌లారెన్స్ లండనులో ప్రాచ్య విజ్ఞాన సంపదనుగురించి ప్రసంగించాడు. ఆ ప్రసంగాన్నిగురించి మీ అభిప్రాయమేమిటని ఇక్కడ ఒక కాంగ్రెస్ నాయకుణ్ణి ప్రశ్నించగా, ఇదివరలో [illegible] కూడా అలాగే ప్రసంగించాడనీ, [illegible] పాలనను యథాప్రకారం సాగించాడనీ సమాధానం చెప్పాడు.

కార్మిక ప్రభుత్వం ఏమైనా చేయగలదా?

ప్రస్తుత పరిస్థితి మరీ విషమించకుండా కార్మికప్రభుత్వం ఏమైనా చేయగలదా అన్నదే ప్రధానమైన ప్రశ్న.

స్థిరసంకల్పంతో కార్మికప్రభుత్వం పరిపాలనను యథాప్రకారానికి భిన్నంగాకుండా సాగించగలదా? ఇందుకు తగిన సన్నాహం ఇప్పటికే ప్రారంభం కాలేదా? న్యూఢిల్లీలో జరిగిన గవర్నర్ల సమావేశం దేశాభివృద్ధి విషయంలో నిరోధకమైన ఖరీదే అవలంబించినట్లు కనిపిస్తుంది. పాపం, బీహారు రాష్ట్రీయయువకుడు మహేంద్రచౌదరిని ఉరితీసివేయడమే ఈ గవర్నర్ల సమావేశ ప్రథమ ఫలితంగా కనిపిస్తున్నది. మహేంద్ర చౌదరిని ఉరితీశారనే వర్తమానం మహాత్మునిమనస్సును విపరీతంగా కలవరపరిచింది. రాజకీయ ప్రతిష్టంభనా పరిష్కారానికై [illegible] చేస్తున్న వైస్రాయి లార్డు వేవెల్ మహేంద్రచౌదరి ఉరిశిక్షను తప్పించలేకపోయినందుకు ఇక్కడ ఆశ్చర్యం కలిగింది. రాష్ట్ర ప్రభుత్వాల తీవ్ర ప్రాతికూల్యం ఫలితంగా వైస్రాయి ఈ యువకుని ఉరిశిక్షను తప్పించలేక పోయారా? "మరచిపోవలసిందీ, మన్నించవలసిందీ" ఉభయత్రావున్నదని వైస్రాయి అన్నారే, ఆ మాట ఏమైంది? వేవెల్ ప్రకటిస్తున్న విధానం బీహారు రాష్ట్రంలో అమలు జరగడంలేదని ఇటీవల శ్రీకృష్ణసిన్హా గారుచేసిన ఆరోపణ మహేంద్రచౌదరిని ఉరితీయడం సంకల్ప నిరూపితమవుతున్నది.

(2 వ పేజీ చూడుడు)

ఆంధ్రుల అభ్యున్నతికి దారి

శ్రీ నీలంరాజు వెంకట శేషయ్యగారి ప్రసంగం

[illegible] ఆగస్టు 12: [illegible]

[illegible]

పప్పోత్సవము (?)

[illegible] ఆరాష్ట్రానికే

సన్నవస్త్రములు ఇండియాలో తయారు తక్కువ

[illegible] జవాబు

[illegible], ఆగస్టు 10: [illegible]

[illegible]

జాతీయ వారోత్సవం

పూనాలో హర్తాల్

పూనా, ఆగస్టు 9: ఆగస్టు 9 [illegible]

[illegible]

[illegible], జాతీయ వారోత్సవం

[illegible], ఆగస్టు 10: [illegible]

[illegible]

డా॥ శ్రీ॥ డా॥ అరండేల్‌గారు

[illegible], ఆగస్టు 12: [illegible] 97.

1878 లో [illegible]. 1903 లో [illegible]. 1917 లో [illegible]

[illegible]

మిత్రరాజ్యాల జవాబు

(1 వ పేజీ తరువాయి)

[illegible]

నేషనల్ : ఆజాదు ఉత్తరప్రత్యుత్తరాలు

జిన్నా సవాళ్లకు ఢిల్లీవర్గాల సమాధానాలు

"ఆంధ్రపత్రిక" విలేకరి

న్యూఢిల్లీ, ఆగస్టు 10: నేషనల్, ఆజాద్ [illegible]

[illegible]

డా॥ శ్రీ॥ సర్ యస్. యస్. సర్కారు

[illegible], ఆగస్టు 12: [illegible]

[illegible]

గాంధిజీ - వార్ధా (?)

(1 వ పేజీ తరువాయి)

[illegible]

శాసనసభల ఎన్నికలు

శాసనసభలకు ఎన్నికలు జరుపవలెనని [illegible]

[illegible]

ఉత్కళాంధ్ర ప్రాంతాలు

బ్రిటిష్ ప్రభానికి సోంపేట ప్రజల కేబుల్

[illegible], ఆగస్టు 9: [illegible]

[illegible]

మహాంధ్ర [illegible]

గాంధిమహాత్ముని అనుతాపము

[illegible], ఆగస్టు 11: [illegible]

[illegible]

(అ. ప్రె.)

వాన్‌గార్డ్ ఫైర్ అండ్ జనరల్ ఇన్సూరెన్సు కంపెనీ లిమిటెడ్, మద్రాసు.

[illegible] రు. 10 [illegible] రు. 25 [illegible] రు. 15 [illegible] 1944 వ సం॥ [illegible] రు. 1,50,000 [illegible]

[illegible]

అప్పుడే నిరుద్యోగ సమస్య మొదలా?

[illegible] 20 [illegible]

[illegible]

1600 [illegible] సమూహాలు

[illegible] 1600 మందికి [illegible]

[illegible]

ఆ [illegible]

[illegible] 80 [illegible]

(స్వ. వి.)

ఎన్నికల సౌకర్యాలు

న్యూఢిల్లీ, ఆగస్టు 9: [illegible] ఎన్నికలకు [illegible] ప్రభుత్వం [illegible]

(స్వ. వి.)

శ్రీమతి టి. వరలక్ష్మమ్మగారి షష్టి పూర్తి

[illegible] ఆంధ్ర యువతీ మండలి [illegible] 24, 25 [illegible] 40 సంవత్సరాలనుంచి [illegible]

[illegible]

ప్రకాశంగారి సంచారం

[illegible], ఆగస్టు 9: [illegible] 17, 18, 19 [illegible]

[illegible]

జరిమానాలు

[illegible]

జాతీయ వారోత్సవాలు

ఆంధ్రదేశంఅన్ని జిల్లాలలోను, పట్నాలలోను—గ్రామాలలోను—నిషేధాజ్ఞలున్న చోట్లతప్ప ఆగస్టు 9 జాతీయ వారోత్సవాలు ఉత్సాహంగా జరిగినవి.

శ్రీకాకుళం

ఆగస్టు 9 న జరిగిన సభలో గిరిమెళ్ళ కుమారస్వామిగారు ఉపన్యసిస్తూ 1942 ఆగస్టు 9 నుంచి జరిగిన సంగతులను గురించి ముచ్చటించారు. ఆగస్టు తీర్మాన తాత్పర్యమును వివరించి జాతీయవార విశేషమును ఉద్ఘాటించారు.

నరసన్నపేట

ఉత్తర విశాఖ కాంగ్రెసు ఎసెంబ్లీ అధ్యక్షుడు గేదెల చంద్రయ్య నాయుడుగారి పెద్దరికాన దేశనాయకుల పటాలతో గొప్ప ఊరేగింపు జరిగిన మీదట చంద్రయ్య నాయుడుగారు జిల్లా కాంగ్రెసు కార్యాలయంపై జాతీయ పతాకం ఎగరేశారు. జి. వి. రమణమూర్తిగారు ఆగస్టు తీర్మానం చదివి, తాత్పర్యం విశదీకరించి, స్వర్గత శూరులను స్మరించారు.

అనకాపల్లి

ఊరేగింపు అనంతరం మాడెం సన్యాసిగారి అధ్యక్షతన సభ జరిగింది. దివంగత వీరుల ఆత్మకు శాంతికోరుతూ తీర్మానించారు.

కాకినాడ

కంచాల కృష్ణమూర్తిగారి అధ్యక్షతన పట్న విద్యార్థి కాంగ్రెసువారు చేసిన సభలో బి. హేమచంద్రభాస్కరరావు, కె. రఘుపతి గారలు ఆగస్టుతీర్మాన ప్రాధాన్యతను తెలిపారు. సభవారు స్వర్గత వీరులను స్మరించారు.

బెజవాడ

కొద్దిపూటకోటిల్లు వద్దగా మినహాగా హరతాళం జరిగింది. నిషేధాజ్ఞలును రాష్ట్రపతి ఆదేశానుసారం స్థానిక కాంగ్రెసువాదులు ఉల్లంఘించలేదు.

బందరు

బందరులోను నిషేధాజ్ఞనుబట్టి ఊరేగింపులు, సభలు జరగకపోయినా విద్యార్థులు అనేకులు పాఠశాలలకు పోక ఉపవాసంచేశారు. చరఖాసంఘము, మహిళా మండలివారును నూలువడకు ప్రదర్శనం చేశారు. పట్టణకాంగ్రెసుసమితి కార్యాలయంలో శ్రీ. పూర్ణ మల్లికార్జునుడుగారు ఆగస్టుతీర్మానం వివరించారు. జాతీయ సేవాసంఘంవారు పతాకప్రతిష్ఠ చేశారు.

చల్లపల్లి

ఏ. యస్. ఆర్. శర్మగారి అధ్యక్షతన విద్యార్థి కాంగ్రెసువారు (నిషేధాజ్ఞను బట్టి) కార్యాలయంలోనే సభ చేశారు. సభాధ్యక్షుడును, పింగళి వీరాంజనేయులు, వి. వి. గోపాలకృష్ణశర్మ, ఇ. వి. సుబ్బారావు, జి. వీరరాఘవయ్య, ఏ. కృష్ణారావుగార్లును ఉపన్యసించారు.

గుడ్లవల్లేరు

జాతీయ వారోత్సవసభలో కీర్తిశేషులైన దేశవీరులను స్మరించారు.

గుంటూరు

గుంటూరుజిల్లా విద్యార్థి కాంగ్రెసు కార్యాలయంలో కె. వి. సుబ్బయ్యగారు జాతీయపతాక ప్రతిష్ఠచేశారు. చానలి సూర్యనారాయణగారు ఆగస్టు తీర్మానం పఠించారు.

పెనుమాక

గుంటూరు తాలూకా పెనుమాకలో ఉదయం పతాకోత్సవానంతరము రాట్న ప్రదర్శనం జరిగినది. సాయంత్రం సంబూరు మధుసూదనరావుగారి అధ్యక్షతన జరిగిన సభలో మేకా కోటిరెడ్డిగారు నాటి ప్రాముఖ్యమును వివరించారు. సభాధ్యక్షుడు ఆగస్టు తీర్మానం చదివారు. సభవారు దేశసూరులను స్మరించారు.

సత్తెనపల్లి

సీతారామశాస్త్రి, వీరభద్రరావు, నరసింహారావు, కృష్ణమూర్తి మున్నగువారు సభలో ఉపన్యసించారు. బలిపోయిన భారతవీరులను తలచుకున్నారు.

గురజాల

సూత్రయజ్ఞంచేశారు. కొప్పూరి వెంకయ్యగారు 1942 ఆగస్టు అనంతర చరిత్రను సింహావలోకనం చేశారు. సభవారు దేశసేవలో ఆహుతి అయినవారిని స్మరించారు.

ఒంగోలు

ఉదయం జండాప్రతిష్ఠ అయిన తర్వాత సాయంత్రము సభలో తాలూకా కాంగ్రెసు అధ్యక్షుడు రామచంద్రుని వెంకటప్పగారు ఉపన్యసించారు. ఆగస్టు తీర్మాన ప్రాధాన్యతను వివరించారు. 10 ఉదయం తాలూకా కాంగ్రెసు ఎసెంబ్లీ కార్యాలయం ఉపక్రమించారు.

నరసరావుపేట

తాలూకాకాంగ్రెసు సమితివారు వీర సంస్మరణచేసి ఆగస్టు తీర్మానం ప్రచురించిన సభ జరిగింది. బ్రహ్మానందరెడ్డిగారి అధ్యక్షతన జరిగింది. సభాధ్యక్షుడు తీర్మాన తాత్పర్యం తెలిపారు.

పొన్నూరు

పూర్తి హరతాళము జరిగినది. ఏర్పాటైన జమాయిషీలో కొల్లూరి సీతారామశాస్త్రిగారు యీవార ప్రాముఖ్యతనుగురించి, నిర్మాణ కార్యక్రమమును గురించి ఉపన్యసించారు.

ఆత్మకూరు

కర్నూలుజిల్లా ఆత్మకూరు గ్రామంలో అంబటి రామిరెడ్డిగారి అధ్యక్షతన సభజరిగినది.

జమ్మలమడుగు

టి. పుల్లారెడ్డిగారి అధ్యక్షతన జరిగిన సభలో బి. సుబ్బరాయశెట్టి, యస్. రంగప్ప మున్నగువారు ఉపన్యసించారు.

అనంతపురం

జాతీయ వారోత్సవ సభాధ్యక్షత వహిస్తూ కె. యస్. రాఘవాచార్యులుగారు ఆగస్టు తీర్మానం చదివి తాత్పర్యం విశదీకరించారు. స్వర్గతవీరులను స్మరిస్తూ సభవారు 10 నిమిషాలసేపు నిలచి మౌన ప్రార్థనచేశారు.

ప్యాపలి

కె. యల్. నారాయణరావుగారి అధ్యక్షతన జరిగిన సభలో ఆగస్టు ఉద్యమంలో బలిపోయిన వీరులకు జోహారులన్నారు.

నెల్లూరు

బెజవాడ గోపాలరెడ్డిగారి అధ్యక్షతన వీర సంస్మరణసభ జరిగినది. రాట్నప్రదర్శనము అయినది.

కోరుటూరు

నెల్లూరుజిల్లా కోరుటూరులో గంథవరపు హనుమారెడ్డిగారి అధ్యక్షతన బహిరంగసభ జరిగినది.

బళ్లారి

సాంబమూర్తి మైదానంలో బి. వెంకోబరావుగారి అధ్యక్షతన సభ జరిగినది. జిల్లాకాంగ్రెసు ఎసెంబ్లీ అధ్యక్షుడు టి. సుబ్రహ్మణ్యంగారు 1920 నుంచీ జరిగిన చరిత్రనుసింహావలోకనంచేశారు. దేశస్వరాజ్యంకోసమై ప్రాణార్పణచేసినవారిని సభవారు స్మరించారు.

నంద్యాల

కాంగ్రెసు ఎసెంబ్లీవారు జాతీయ వారోత్సవాలు ప్రారంభించారు. జండా ప్రతిష్ఠ, ప్రభాత భేరీలు ఉదయం జరిగినవి. సాయంత్రం వాద్యాలతో ఊరేగింపు జరిగిన మీదట నైప సుబ్రహ్మణ్య శర్మగారి అధ్యక్షతన బహిరంగసభ ఏర్పాటైనది. రేవనూరు రామారావుగారు ఆగస్టు తీర్మానం వినిపించారు.

గిద్దలూరు

కందుల సుబ్బరెడ్డిగారి అధ్యక్షతన తాలూకా కాంగ్రెసు సమితివారు సభ చేశారు. అంతకు ముందు పెద్ద ఊరేగింపు జరిగింది. సభాధ్యక్షుడు వీర యోధులను స్మరిస్తూ 1942 ఆగస్టు ఉద్యమానికి సాటి 1857 విప్లవమే నన్నారు. బలరామరెడ్డిగారు మాట్లాడుతూ జాతీయవార ప్రాముఖ్యమును, ఆగస్టు తీర్మాన విశిష్టతను తెలిపారు.

తిమ్మనచర్ల

ఏ. రాయప్పగారి అధ్యక్షతను జరిగిన సమావేశంలో సభవారు దేశానికై ప్రాణత్యాగంచేసిన వీరయోధులను స్మరించారు. అనంతరం రాయప్పగారు నిర్మాణ కార్యక్రమ తాత్పర్యం విశదీకరించారు.

బి. వీరభద్రప్పగారి అధ్యక్షతన ఆర్యవైశ్య యువజన సంఘంవారు కూడా సభ చేశారు. పి. బాలసుబ్బయ్యగారు ఉపన్యసించారు.

కర్నూలు

ఊరేగింపు తర్వాత సాయంత్రము ఆర్. తిప్పారెడ్డిగారి అధ్యక్షతన సభ జరిగినది. జిల్లా రైతుసంఘాధ్యక్షుడు వై. స్వామిరెడ్డిగారు ఉపన్యసిస్తూ 1942 ఆగస్టు అనంతరం నిర్బంధాలకు దారితీసినవారు దేశద్రోహులు, వారిలో పాల్గొని మరణించినవారు చిత్తశుద్ధి కలిగిన దేశభక్తులు అంటూ వారికి జోహారు లర్పించారు. పి. హనుమంతరావు, స్వర్ణం వెంకటరెడ్డిగార్లుకూడా ఉపన్యసించారు.

బాపట్ల

కాంగ్రెస్ సమితి, యువ, విద్యార్థి కాంగ్రెసులవారు సభచేశారు. 3 సంవత్సరాలకు మళ్ళీ ఆగస్టు 9 న గాంధీచౌకులో జండా ఎగరవేశారు. సాయంత్రం నగరం తోరణ జండాలతో అలంకరించారు. [illegible] ప్రకాశం వచ్చినది. వేదాంతం వాసుదేవరావుగారి అధ్యక్షతన జరిగినసభలో వి. యల్. సుందరరావుగారు ఉపన్యసించారు. దేశానికై ప్రాణాలిచ్చిన వారిని సభవారు స్మరించారు. 10 తేదీన సాగివిజయరామరాజుగారి అధ్యక్షతన జరిగినసభలో వేదాంతం వాసుదేవరావు, గాజులూరు కనకరావు మున్నగువారు ఉపన్యసించారు.

తెనాలి

తెనాలి నేషనల్ క్లబ్ లో ఆంధ్ర రాష్ట్ర కాంగ్రెస్ ఎసెంబ్లీ అధ్యక్షుడు కల్లూరి చంద్రమౌళిగారు జాతీయ వారోత్సవ సందర్భమున పతాక ప్రతిష్ఠ చేశారు.

రవీంద్రవర్ధంతి

విజయనగరం

డి. వి రమణగారి అధ్యక్షతను విద్యార్థి సంఘంవారు సభ జరిపారు. ఎస్ టి. రంగాచారి, ఎస్. వి. సూర్యనారాయణ గార్లు మాట్లాడారు.

అనకాపల్లి

అల్లా సత్యనారాయణగారి అధ్యక్షతను విద్యార్థి కాంగ్రెసువారు సభజరిపారు. జనమంచి సీతారామస్వామి, సీతాంబరం వెంకటకృష్ణమాచార్యులుగార్లు మాట్లాడారు.

పెదవడ్లపూడి

నాగళ్ల సాంబయ్యగారి అధ్యక్షతను సభజరిగింది, వై. రామశేషారావుగారు మాట్లాడారు.

రాజమండ్రి

ఎస్. నరసింహ అయ్యంగారి అధ్యక్షతను విద్యార్థి కాంగ్రెస్ వారు సభచేశారు. జయంతి గంగన్న, రాయసం వెంకటశివుడు, ఆర్. ఎస్. శర్మగార్లు మాట్లాడారు.

స్థానిక యువజన, అభ్యుదయ రచయితల, మహిళాసంస్థలవారు అడవి శంకరరావుగారి అధ్యక్షతను సభ జరిపారు. కవికొండల వెంకటరావు, నందూరి బంగారయ్య, మద్దూరి శివరామకృష్ణయ్య, పాలకోడేటి సూర్యప్రకాశరావు పిలకాగణపతిశాస్త్రిగార్లు మాట్లాడారు.

ప్రేమ సమాజంవారుసోమిన కామేశ్వరరావుగారి అధ్యక్షతను సభ జరిపారు. జనమంచి కామేశ్వరరావుగారుమున్నగువారు మాట్లాడారు.

హిందీ విద్యార్థులు ఆర్. బి. వెంకట్రావులగారి అధ్యక్షతను సభచేశారు.

పామర్రు

బొమ్మారెడ్డి సోమిరెడ్డిగారి అధ్యక్షతన జరిగినసభలో యలమంచిలి బాలకోటయ్య కొండపల్లి సీతారామయ్యగారలు ఉపన్యసించారు.

కపిలేశ్వరపురం

రామచంద్రపురం తాలూకా కపిలేశ్వరపురంలో బులుసు సుబ్బారాయుడుగారి అధ్యక్షతన జరిగినసభలో వేమవరపు వేంకటరమణ, నలమాటి సూర్యనారాయణ మున్నగువారు రవికవినిగురించి ఉపన్యసించారు.

పెడన

యువజనసంఘంవారు చేసిన సభలో తాతినేని సూర్యప్రకాశరావుగారు రవీంద్రుని రాజకీయ భావననుగురించి ఉపన్యసించారు.

చిలకలూరిపేట

ఆంధ్ర జానాట్యమండలివారు రవీంద్ర వర్ధంతి సందర్భమున ప్రతిమ అనే బెంగాలు కరుణనాటకం ఆడారు.

పెనుగొండ

దేవల సూర్యనారాయణగారి అధ్యక్షతన జరిగిన సభలో కోటిపల్లి అప్పన్న, తాడి సుబ్బారెడ్డి, గులువూరి ముత్యాలు, వసగం శంకరం మున్నగువారు ఉపన్యసించారు.

వార్తావళి

బెజవాడలో స్థానిక విద్యార్థి కాంగ్రెస్ ప్రచారకుల సమావేశం గరిమెళ్ల రామశాస్త్రిగారి అధ్యక్షతను ఈ 6 న జరిగింది. జిల్లా విద్యార్థి కాంగ్రెసు వార్షికోత్సవాలకు శ్రీ కృష్ణగారిని కార్యదర్శిగా ఎన్నుకున్నారు. వార్షికోత్సవాలు ఈ 25, 26 లలో జరప తీర్మానించారు.

సుప్రసిద్ధ విశ్వనాథంగారు అఖిలభారత చేనేత బోర్డుకు మెంబరుగా ప్రభుత్వ నియమితులయిన సందర్భంలో పెద్దాపురం చేనేత వర్తక సంఘంవారు విశ్వనాథంగారికి జిల్లా కంట్రోలు ఆఫీసరు అధ్యక్షతను విందు చేశారు.

కొవ్వూరుతాలూకా బ్రాహ్మణగూడెం యువజన కాంగ్రెసుకు మాధవరెడ్డి తాతయ్యగారు అధ్యక్షులుగానూ, మాధవరెడ్డి అప్పారావుగారు కార్యదర్శిగానూ కార్యవర్గం ఎన్నికలు జరిగినవి.

నరసన్నపేటలో తాలూకా చేనేత పారిశ్రామికుల సభ రాపర్తి జగన్నాథరావుగారి అధ్యక్షతను జులై 29 న జరిగింది. అక్కల కోటయ్యగారు మాట్లాడారు.

తిలక్ వర్ధంతి

పెడన

బందరు తాలూకా కాంగ్రెసువారు పెడనలో పుప్పాల సూర్యప్రకాశరావుగారి అధ్యక్షతన జరిపారు. మానికొండ సత్యనారాయణశాస్త్రి గారు మాట్లాడారు.

విజయనగరం విద్యార్థి సంఘ సమాజ సమావేశ సభ జరిగింది. ఎస్. వి. సూర్యనారాయణగారు అధ్యక్షత వహించారు. కె. వి. కె. వల్లభరావు, ఎస్. టి. రంగాచారి, ఎం. వి. శాస్త్రిగార్లు మాట్లాడారు.

ఆంధ్రమహాసభ

కార్యవర్గసభ నంద్యాలలో జరుగును

గా. హరిసర్వోత్తమరావుగారు యిట్లు వ్రాయుచున్నారు:—ఆంధ్రమహాసభ కార్యవర్గ సమావేశము ఆదివారము 26 వ తేదీ సాయంకాలము 5 గంటలకు నంద్యాలలో జరుగును.

ఎన్నికల తేదీలు; మహాసభ 24 వ సమావేశం ఎచ్చట ఎపుడు జరపాలి; ఒరిస్సా డామిషైలు సమస్య; ఉత్తర విశాఖ కరువుగూర్చి డా॥ గురుమూర్తిగారి నివేదిక మున్నగు విషయములు చర్చింపబడును.

కొవ్వలిలో 38 మంది ఎరెస్టు

ఏలూరు, ఆగస్టు 7: కొవ్వలి గ్రామస్థులను మొత్తం 38 మందిని ఏలూరు పోలీసువారు ఎరెస్టుచేసి జామీనుపై వదిలారు. వీరిలో 33 గురు హరిజనులు, 5 గురు కమ్మవారు. జూలై 29 న కొవ్వలి హరిజనులలో రెండు కక్షులవారికి జరిగిన సంఘర్షణను బట్టిన్నీ ఆ రాత్రి హరిజనులు కొందరు గ్రామ మునసబును మరి యిద్దరిని అడ్డగించి కొట్టినారన్న కేసును పురస్కరించుకొనిన్నీ యీ ఎరెస్టులు జరిగినవి.

ఏలూరు విద్యార్థి కాంగ్రెసు

ఏలూరు, ఆగస్టు 7: గద్దే విష్ణుమూర్తిగారి అధ్యక్షతన నిన్న సాయంత్రం కాంగ్రెసు ఆఫీసులో ఏలూరు విద్యార్థి కాంగ్రెసు మహాసభ జరిగినది. బడేటి వెంకటేశ్వరరావుగారు అధ్యక్షుడుగను, పి. సీతారామయ్యగారు ఉపాధ్యక్షుడుగను, పి. శేషయ్యగారు ప్రధాన కార్యదర్శిగను, యం. రమణరావుగారు సహాయ కార్యదర్శిగను ఎన్నికలు జరిగినవి.

బ్రాహ్మణతర్ల

టెక్కలి తాలూకా చేనేత పారిశ్రామిక మహాసభ బ్రాహ్మణతర్లలో కాశిన బసవరాజుగారి అధ్యక్షతను జరిగింది. కాంగ్రెస్, కిసాన్ కాంగ్రెస్, విద్యార్థి కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. కె. ఎస్. తిలక్ గారు జండా ఎగరేశారు. అక్కల కోటయ్యగారు సభను ప్రారంభించారు. దేశంలో బట్టల కొరతను నిర్మూలించాలి అంటే, మగ్గాలకు పని విరివిగా కల్పించి, కొత్త మగ్గాలను ప్రోత్సాహపరుస్తూ, నూలు విరివిగా సప్లయిచేయాలి అని ఆచార్యరంగాగారు చెప్పారు. రాపర్తి జగన్నాథరావు, బెంకి కూర్మదాసు, కొర్ల హరికృష్ణ చౌదరి, మల్లికార్జునరావుగార్లు మాట్లాడారు.

విరాళం

హిందూపురంలోని సేవామందిరం కార్యకర్త హ. నరసింగరావుగారు ఇలా వ్రాస్తున్నారు. సేవామందిరం ఆవరణలో విద్యార్థి నిలయానికి స్థానిక కాంగ్రెసు అభిమానులూ, మ్యునిసిపల్ మాజీ చైర్మనూ అయిన ఎం. ఎస్. అశ్వత్థయ్యగారు తమతల్లి పేర రు. 3 వేలు విరాళం ఇచ్చారు.

సానుభూతి సభ

అవనాని, ఆగస్టు 8: బళ్లారిజిల్లా గ్రామోద్యోగుల సంఘంవారు శ్రీ కల్లుదేవకుంట శివారెడ్డిగారి మృతికి సానుభూతి తెలిపే నిమిత్తము లింగనగౌడ్ గారి అధ్యక్షతను అత్యవసర సమావేశం జరిపారు. సుమారు 80 మంది గ్రామోద్యోగులు సభకువచ్చారు. ఏ. ప్రహ్లాదరావుగారు సానుభూతి తీర్మానమును ఉపపాదిస్తూ గ్రామోద్యోగుల ఉద్యమానికి శివారెడ్డిగారుచేసిన సేవలను వివరించారు. తీర్మానము ఏకగ్రీవముగా ఆమోదింపబడినది.

కీ॥ శే॥ కల్లుదేవకుంట శివారెడ్డిగారు స్వగ్రామంలో కొద్దిరోజులక్రితము స్వల్పరోగంవలన అకస్మాత్తుగా కాలంచేశారు. వీరు అవనాని తాలూకా గ్రామోద్యోగ సంఘానికి అధ్యక్షులుగా ఉండేవారు. 1942 సెప్టెంబరులో ఉద్యమానికి సహాయముచేయుమని గ్రామోద్యోగులను ప్రోత్సహించారని సర్కారువారు వారిని బేలూరు జైలులో డిటైను చేసి 1944 లో విడిచారు. తర్వాత డిపార్టుమెంటల్ విచారణచేసివారిపై నేరాలు రుజువు కానందున తిరిగి గ్రామ మునసబుపనిని వారికిచ్చినారు.

ఉత్కళచేనేత సభ

ఉత్కళ చేనేతవారల సభ ఆగస్టు 4 న కటకంలో కాశిన బసవరాజుగారి అధ్యక్షతన జరిగినది. అఖిలభారత చేనేత బోర్డుకు ఏ. యస్. యస్. మూర్తిగారిని ఒరిస్సా ప్రతినిధిగా ఎన్నుకొని వారిని నామినేట్ చేయించవలసినదిగా ఒరిస్సా ప్రభుత్వాన్ని కోరారు. నాగపురంలో జరిగే మహాసభకు ఏ. యస్. యస్. మూర్తిగారిని ప్రతినిధిగా ఎన్నుకొన్నారు. ఒప్పుకొని కృషిచేస్తున్న చేనేత పరిశ్రమను కంట్రోలుపెట్టి చేయించవద్దని తీర్మానించారు. అన్ని రాష్ట్రాలలోని నేతవారల స్థితి గురించి శ్రద్ధచేస్తున్న కాశిన బసవరాజుగారిని అభినందించారు.

Edited, Printed & Published by S. Sambhu Prasad, at the Andhra Patrika Press, No. 7 Thambu Chetty Street, G. T. Madras.

మద్రాసులో స్వాతంత్ర్య వారోత్సవాలు

మద్రాసు ఆంధ్రకాంగ్రెసు స్వరాజ్య వారోత్సవాలలో రెండోరోజు మతసఖ్యత దినోత్సవం మహాజనసభహాలులో సభ: ఎడమనుంచి కుడికి నిలబడినవారు. (1) బచ్చు జగన్నాథదాసు (2) ఖాసా సుబ్బారావు (3) ఎస్. ఎం. ఫాజిల్ (4) తట్టా రాఘవాచారిగారలు.

మదరాసులో ఆంధ్ర కాంగ్రెసు ఉత్సవాలు హరిజన దినోత్సవం: చూలైలో 11 వ తేదీన జరిగిన బహిరంగసభ కూర్చొన్నవారు (1) తట్టా రాఘవాచారిగారు (2) దీ॥ బ॥ భాష్యం అయ్యంగార్.

అహింసా సిద్ధాంతం ఋజువయింది

ఆటమికుబాంబు ప్రమాదంగూర్చి ఖాసా సుబ్బారావుగారు

మదరాసు, ఆగస్టు 11: శ్రీ ఖాసా సుబ్బారావుగారు నిన్నసాయంకాలం జాతీయవారం సభయందు హిందూ ముస్లిము సఖ్యతగూర్చి ప్రసంగించుచు, సఖ్యత చెడి ద్వేషం పెరగడం ఎందుచేత కలుగుననగా, ఒకపక్షంవారు బలమధికమయి దుర్న్యాయాలకు గడంగినను, అట్లాచేయగల శక్తి వారికున్నదని రెండోవారు భయపడుటవల్లను, కలుగుననిరి. అట్టిభయం లేకుండా చేయాలి, దుర్న్యాయాలు జరుగకుండా చూడాలి. అపుడే సఖ్యత కుదరగలదనిరి.

విపరీతమగుశక్తి ఒకరిలో నుండుటే యుద్ధాలకు కారణము. జపాను దుర్న్యాయం చేసినదని దానిమీదను యుద్ధానికి గడంగిన మిత్రమండలివారు యిప్పుడు క్షణంలో సర్వనాశనం చేయగల అటమికు బాంబులు ప్రయోగించుటవల్ల వారిది దుర్న్యాయమా వీరిది దుర్న్యాయమా అని సందేహింపవలసి వస్తున్నది. ఈ ఆయుధం రావడంవలన యే దేశం యొక్క భద్రత సుస్థిరంకాదు. దేశరక్షణ సిద్ధాంతాలే యికముందు మారిపోవాలి. సైనికబలాలకు ఎంతడబ్బు ఖర్చుచేసినా, యీ బాంబుల దాడి యెదుర్కొలేవు. సైన్యాలు నిరుపయోగము. కనుక సైన్యాలకై డబ్బు వృథా చేయ నవసరం లేదు. కనుక స్వరక్షణకు సైనిక బలం నిరుపయోగము కనుక, అహింసా విధానమే గత్యంతరము. అందుకు గాంధిగారి బోధనే ప్రపంచంలో అన్ని దేశాలు అనుసరించుట మంచిది." అని సూచించిరి.

సాంఘిక మత వైషమ్యాలకు కారణము, ఒక తెగవారు యింకో తెగను పీడించుకొనితిని, అన్ని సౌకర్యాలు తామే ఉంచుకొని, మిగిలినవారికి లేకుండా చేయడం. పూర్వం యిలా జరుగుటవల్లనే యీ సంఘాలలో తరతమ భేదాలు వచ్చినవి. అట్టిదానికి యికముందు తావు యీయరాదనిరి.

ఎస్. ఎం. ఫాజిలు గారు, ముస్లిము లధికంగానున్న రాష్ట్రాలలో హిందువులకు బలంలేదనియు, అల్పంగానున్న రాష్ట్రాలలోనే ముస్లిములకు అధికసంఖ్యవారు అన్యాయంచేస్తారను భయంకలదనియు, అది పోగొట్టిన సఖ్యత కలుగుననియు చెప్పిరి.

ఆర్. కృష్ణమూర్తిగారు కూడా ప్రసంగించిన పిమ్మట అధ్యక్షునకు వందనము అర్పించుటతో సభ ముగిసెను.

రాఘవాచారిగారు హరిజన దినోత్సవ సందర్భమున చూలైలో జరిగిన బహిరంగ సభలో మాట్లాడుతూ చెప్పారు. దీ॥ బ॥ వి. భాష్యం అయ్యంగారు అధ్యక్షత వహించారు.

అధ్యక్షులు అస్పృశ్యతను నివారించుకోవాలని అగ్రజాతులవారికీ, త్రాగుడు మొదలైన దుర్నడతలు వదులుకోవాలనీ హరిజనులకు హితవిచ్చారు. డిసెంబరులో మహాత్ముడు మద్రాసు వచ్చినపుడు హరిజన వాడలకు తీసుకు వస్తామని హామీ ఇచ్చారు.

శ్రీయుతులు నిప్పట్ల రోశయ్య, కొమ్ము రాఘవయ్య, భూలోక తిరుపాలు, చంచల అంకయ్య, పదర్ల కొండయ్య, అంగలకుర్తి లింగయ్య, తాడిపర్తి లింగయ్య, అద్దంకి పాపయ్యగారలు తమ కులస్థులు పడుతున్న అవస్థలను దీనస్థితినీ కండ్లకు కట్టేటట్లు చెప్పుకున్నారు.

వందనవాచకంతో సభ ముగిసింది.

ఓటరుల జాబితా

కేంద్ర శాసనసభా ఓటరులుగా నుండుటకు అర్హత ఏమనగా, ఆస్తిపన్ను రూ 20 గాని, వృత్తిపన్ను రూ 20 గాని, రాబడిపన్ను ఏమాత్రమైన గాని చెల్లించే వారందరు అర్హులే. కావున యీ అర్హత గల వారంతా తమపేరు జాబితాలో లేకుంటే 14-వ తేదీలోగా రిజిష్ట్రేషను ఆఫీసరుకి దరఖాస్తు పెట్టుకోవలెను. మదరాసు మహాజనసభ హాలులో దరఖాస్తు ఫారాలు దొరకును. 14 తే 12 గం లోగా అందరు తమ ఫారాలు పూర్తిచేసి ఆసభయందొసంగిన అధికారులకు అందజేయబడును.

అని కె. వెంకటస్వామి నాయుడుగారు అధ్యక్షులు తెల్పుచున్నారు.

పేద రయితనగా నెవరు?

సస్యాభివృద్ధికార్యక్రమం ప్రకారం ప్రతిజిల్లాలో అర్హులగు పేద రయితులకు పచ్చి ఎరువు విత్తనాలు రూ 2000 ల వరకు పంచిపెట్టదలని ప్రభుత్వంవారు ప్రకటించిరి. అనంతపురం జిల్లా పెనుగొండలో రూ 5/మాత్రమే శిస్తుకడుతున్న రయితులు గూడ పేదరయితులనిర్వచనంలోనికివచ్చుట లేదు. కనుక అనంతపురం, బళ్ళారి, కడప, కర్నూలులందు పేదరయితను పదానికి నిర్వచనం రివిన్యూ బోర్డువారు యీ దిగువరీతి మార్చిరి.

1. స్వంతసాగు చేసుకుంటూ సాలుకి 10 శిస్తు కడుతున్నవారు, 2. సాలుకి 75 లేక అంతకు తక్కువ శిస్తు కడుతున్న కౌలుదారుడు పేదరయితు లనిపించుకొందురు.

ఎక్కువ యిండ్లు కట్టాలి

మదరాసులో మధ్యతరగతి ప్రజలకొరకు ఎక్కువయిండ్లు కట్టించి యిమ్మని ప్రభుత్వంవారు తీసుకున్న యిట్టి ఖాళీచేసి యిమ్మని కట్టుకుపేవారికి సరకు యిమ్మని ప్రభుత్వంవారిని కోరుటకు తీర్మానింప కార్పొరేషను ప్రత్యేకసభ జరుపమని 13 గురు సభ్యులు కోరినందున 21 వ తేదీన మేయరు ప్రత్యేకసభ ఏర్పాటు చేసెను.

మదరాసులో హరిజన దినోత్సవం

చెన్నపురి, ఆగస్టు 12: "మద్రాసులో కొన్ని వేలమంది హరిజనులు అనేకవిధను లైన బాధలకు లోనౌతున్నారు. మద్రాసు హరిజన సేవక సంఘమువారు, మద్రాసు పౌరులు తమ దృష్టిని వీరిపైకి ఒకసారి ప్రసరింప చేయాల్సి" అని శ్రీ తట్టా

జీవితంలో శిల్పానికి స్థానం

సర్ కొంతి రామమూర్తిగారి ప్రసంగం

చెన్నపురి, ఆగస్టు 12: "భారత ప్రశస్త్యాగానంలో ఒద్దిక శాస్త్రదీక్షను సంలించకుండా, విజ్ఞానశాస్త్రంపై దృష్టిని లగ్నంచేస్తున్నాం. కాని శిల్పంఅంటే ఇప్పుడు మనంచూపే శ్రద్ధాభక్తులు ఎంతమాత్రం చాలవు. ఏ జాతియొక్కగాని ఆధ్యాత్మిక భాగ్యానికి సూచిక ఆజాతి శిల్పం ఊర్జస్వంతమే" అని సర్ కొంతి వెంకట రామమూర్తిగారు నిన్న సాయంత్రం లక్ష్మీపురం యువజన సమితిలో జీవితంలో శిల్పానికిగల స్థానాన్ని వివరిస్తూ చెప్పారు. దీ. బ. కె. ఎస్. రామస్వామి శాస్త్రిగారు అధ్యక్షత వహించారు.

శ్రీ రామమూర్తిగారు ఇట్లా చెప్పారు: ప్రాచ్య, ప్రతీచీశిల్పాలు భిన్నతత్వంగలవి. భారత శిల్పనిత్య.సత్యాన్వేషణపాశ్చాత్య శిల్పి ప్రకృతి సౌందర్యాన్ని ఐహిక సంబంధమైన విషయాలనీ చిత్రిస్తాడు. మానవుని హృదయాన్ని స్పందించే ఏ కాగ్రత సౌందర్యోపాసన. జీవితానికి నివేదించేది సౌజన్యం. మనస్సుకు విజ్ఞానమిచ్చేది సత్యం. ఈమూటికీ సమానగుణం సఖ్యమే. పాశ్చాత్యులు ఐహిక విషయాలకు ప్రాధాన్యమిస్తారు. ప్రాచ్యదేశస్థులు ఆముష్మికానికి, ఆత్మకు అగ్రస్థానమిస్తారు. హిందువులు జగత్తును ఏకంగానూ, ద్వైతంగాను వర్ణిస్తారు. దాన్నే సచ్చిదానందమంటారు. అది ఏకసంకల్పరూపమే గాబట్టి దాన్ని విభజించటానికి వీలులేదు. సర్వజీవులకూ, సర్వజ్ఞానానికీ అదే ఆధారం. అది అచంచలమైనది అసాధ్యమైనది.

ఆధ్యాత్మిక శిల్పం హృదయంనుంచి ప్రవహిస్తుంది. దానికి ఐహిక శిల్పానికి లేని ఒక నూతనత్వం వాజ్మానవతనం ఉంటయి. ఆధ్యాత్మిక శిల్పం శుద్ధశిల్పం. భౌతికశిల్పం సంయుజశిల్పం. ఆధ్యాత్మిక శిల్పం రసానుభవ స్వేచ్ఛ కుపాధనం. ఐహిక శిల్పలక్ష్యం రసాత్మక స్థాయి శిల్పానికి ఇరుసు ఐక్యం. విజ్ఞానానికి పీఠం ద్వైతం. శిల్పం నిర్గుణాత్మకం. విజ్ఞానం పరస్పర సంబంధకం. శిల్ప, విజ్ఞానాలకు ముడి దర్శనశాస్త్రం. ఆత్మానుగతమైన ఐక్యాన్ని జ్ఞానానుగతమైన భిన్నత్వానికి అది అనువర్తిస్తుంది. ఆత్మ నిత్యసత్యము. జీవితానికి ఆత్మ ఆధారం. శిల్పం హృదయంగమం. ఏజాతి ఆత్మగా ఉత్సాహశక్తులుగాని క్షీణించినవా, ఆజాతి శిల్పంక్షీణిస్తుంది. కవిత్వానికి, సంగీతానికి, శిల్పానికి, స్పందించి చలించి చైతన్యం వహించిన జాతి జడత్వంలో పడిపోతుందనాలి. పట్టి ఐహిక శిల్పానికే అతిగా గంతులు వేసే జాతి గంగవెర్రు లెత్తిందన్నమాట.

ఇప్పుడు విజ్ఞానానికి, దర్శనశాస్త్రానికి కల్యాణమవుతోంది. దానికి పురోహితుడు గణితం. అయితే ఈసందర్భంలో వినిపించే సంగీతం సమశ్రుతిలో లేదు. ఇప్పుడు ఆధ్యాత్మిక ప్రపంచంనుంచి సంగీతం వినిపిస్తోంది. ఈ ఆధ్యాత్మిక విద్యను భారతజాతికన్న హెచ్చు అభ్యసించిన జాతిలేదు. ఈ అధ్యయనం లోకకల్యాణానికి తోడ్పడునుగాక.

వందనవాచకంతో సభ ముగిసింది.

హరికథా కాలక్షేపం

మద్రాసు చెట్టి రామన్న వీధిలో శ్రీరామకృష్ణ చైతన్యమందిరంలో శ్రీమాన్ అడిగోపుల వెంకట నరసింహదాసుగారు సంపూర్ణ రామాయణమును హరికథా కాలక్షేపమును జరిపిరి. ఆర్యవైశ్యులు అమితానందమును తెలుపుచూ విద్వత్తుకు మెచ్చి సువర్ణ గంటాయుత సింహాలలాట కంకణమును బహూకరించి "హరికథాశార్దూల" మను బిరుదము నొసంగిరి.

పాదరక్షల పరిశ్రమ

యుద్ధానంతరపు ప్లాన్లు

యుద్ధానంతరము ఇండియాలో పాదరక్షల పరిశ్రమ సభివృద్ధి చేయుటకు స్థితిగతులను పరిశీలించుటకూ ఆల్ ఇండియా ఫుట్‌వేర్ అసోసియేషను ఫెడరేషను ప్రెసిడెంటును, ఇండియా గవర్నమెంటు ప్లానింగ్ కమిటీ లెదర్‌సబ్ ప్యానెల్ మెంబరునగు కైజర్ అహ్మదుగారు విమానములో ఇంగ్లండు వెళ్లినారు. ఇంగ్లండు నుంచి వీరు అమెరికా వెళ్లెదరు. కైజర్ అహ్మదుగారు ఇండియా పాదరక్ష పరిశ్రమ అభివృద్ధికి కావలసిన ఆధునిక యంత్ర సామగ్రి సంతోను ఫెడరేషను సభ్యులకుగాను సేకరించెదరు. దేశీయ పాదరక్ష పరిశ్రమ అభివృద్ధికిగాను బ్రిటిషు పారిశ్రామికులు పశ్చిమ పారిశ్రామికులు కలసి పనిచేయు నవకాశములు కూడ పరిశీలించెదరు. కైజర్ అహ్మదుగారు "ఫుట్‌వేర్ మాగజన్" ఆఫీసు పత్రికను స్థాపించుటకు ప్రభుత్వపు అనుమతి పొందియున్నారు. ఈ రకపు పత్రికలలో ఇండియాలో ఇదే మొదటిది.